పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I.No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక: 32 ఆదివారం 30- 11 - 2025 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు అద్భుతాలు సృష్టిస్తున్నాయి

**ఇతర దేశాల జెన్‌జీ తరానికి ఆదర్శంగా భారత యువత**

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు అద్భుతాలు సృష్టిస్తున్నాయన్న ప్రధాని

త్వరలో అణుశక్తి రంగంలోనూ ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పిస్తామని వెల్లడి

శంషాబాద్‌లో స్కైరూట్ ఆఫీస్ 'ఇన్ఫినిటీ క్యాంపస్' ప్రారంభించిన ప్రధాని



సృజనాత్మక ఆవిష్కరణలతో దూసుకెళుతున్న భారత దేశ యువత ఇతర దేశాల జెన్‌జీ తరానికి కూడా ఆదర్శంగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. దేశం ఈ రోజు అంతరిక్ష రంగంలో మిగతా 2లో

## ఇంత జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉన్నారేం?



ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తీవ్రతరమవుతోంది

దేశరాజధాని వాయు కాలుష్యంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.

పిల్లలు ఊపిరి తీసుకోలేని పరిస్థితుల్లో అవస్థతలు పడుతున్నారని.. ఇంత జరుగుతున్న ప్రధాని మోదీ ఏం పట్టనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు.

దేశరాజధాని వాయు కాలుష్యంపై కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2లో

## కాళేశ్వరంతో కామారెడ్డికి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలే

**ప్రజలకు మేలు మాత్రం శూన్యమే**

కాళేశ్వరం ప్రాజెక్టుతో కామారెడ్డి ప్రాంతంలోని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదని, ఈ విషయం చెబితే బీఆర్ఎస్ వాళ్లు నా మీద నోరు వేసుకొని పడిపోతారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తో ఇక్కడి ప్రాంతానికి ఉపయోగం లేకపోవడంతో ఈ ప్రాజెక్టు పనులను కొనసాగిస్తారా..?ప్రత్యామ్నాయంగా కామారెడ్డికి నీళ్లు తెస్తారా.. అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు



కాళేశ్వరం ప్రాజెక్టుతో కామారెడ్డి ప్రాంతంలోని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదని, ఈ విషయం చెబితే బీఆర్ఎస్ వాళ్లు నా మీద నోరు వేసుకొని పడిపోతారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మిగతా 2లో

## పిల్లలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం అవసరమా?



- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.
- ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై స్పందించారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకునే మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలి

ప్రజా ఆస్తులైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప.. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్క చుక్క నీరు ఇవ్వలేదు

చేరికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు

రేవంత్‌రెడ్డి ఒక సీఎంలా కాకుండా కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

తెలంగాణభవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.

వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మొదట మూసీ భూములు, ఆ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడ్డ రేవంత్ దృష్టి.. ఇప్పుడు హైదరాబాద్‌లోని పారిశ్రామిక భూములను దోచుకోవడంపై పడిందని విమర్శించారు.

**సీఎం కాదు.. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా రేవంత్**

**పాలమూరుకు రేవంత్ చేసింది శూన్యం**

**రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి ఒక సీఎంలా కాకుండా కేవలం రియ ల్ ఎస్టేట్ ఏజెంట్‌లా వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. మిగతా 2లో

స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలని తెలిపారు. అలాగే అత్యధిక స్థానాలు సాధించేలా తీసుకోవాల్సిన వ్యూహంపై మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి తగు సూచనలు, దిశానిర్దేశం చేశారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా.. మంత్రి హామీ


2లో

- అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న జగిత్యాల కు చెందిన రిపోర్టర్ మహమ్మద్ షఫీకి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.50 వేల ఆర్థిక సాయం అందించి మరోసారి మంచి మనసును చాటుకున్నారు.
- జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సహాయాన్ని అందజేసిన మంత్రి, పాత్రికేయులు తన ఎదుగుదలలో కీలక పాత్ర వహించారని గుర్తుచేశారు.

## పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి దూసుకెళ్లిన రైలు.. 11 మంది దుర్మరణం



పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది కార్మికులు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది మిగతా 2లో

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్

వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో మిగతా 2లో

## ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం

'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటన

బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధానంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై మిగతా 2లో

## వాస్తవాలు నేను నిరూపిస్తా: కౌశిక్‌రెడ్డి



- చెక్ డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాస్ట్ చేసినట్లు అనుమానాలున్నాయని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు.
- వాస్తవాలను తాను చూపిస్తానంటూ సవాల్ చేశారు కౌశిక్‌రెడ్డి.
- వాస్తవాలు చూపిస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావ రాజకీయాల నుంచి తప్పుకుంటారా?, అని ప్రశ్నించారు.

చెక్ డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాస్ట్ చేసినట్లు అనుమానాలున్నాయని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. వాస్తవాలను తాను చూపిస్తానంటూ మిగతా 2లో

## బీసీ బిల్లుపై ప్రధానితో చర్చలకు సిద్ధం

నిర్ణీత ఫార్మాట్‌లో సమాచారం ఇచ్చేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగం

రాష్ట్ర ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పాల్గొన్న బీజేపీ ఎంపీలు.. బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీల గైర్హాజరు

ప్రధాని మోదీ సమయం ఇస్తే బీసీ బిల్లుపై చర్చించేందుకు సీఎం రేవంత్ అధ్యక్షతన ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తీసుకురావాలని ఎంపీలను కోరారు.

నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వాలని లేదా ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పెట్టాలని సూచించారు.

అన్ని పార్టీల ఎంపీలు ప్రధానమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరారు.

పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర ఎంపీలతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్‌కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, నగేష్ పాల్గొన్నారు. మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు.

**ఆయన సమయమిస్తే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్దాం**

**రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు ప్రధానిని కలిసి వినతిపత్రం ఇవ్వాలి**

**రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రానికి లేఖలు రాశాం**


**పార్లమెంటు సమావేశాల్లో ఆ అంశాలను ప్రస్తావించండి**



రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకతీతంగా ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంట్‌లో ఎంపీలు అడగాలనుకునే సమాచారాన్ని వీలైనంత త్వరగా అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ప్రధాని మోదీ సమయం ఇస్తే బీసీ బిల్లుపై చర్చించేందుకు సీఎం రేవంత్ అధ్యక్షతన ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకంగా మిగతా 2లో

## కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీలు



- బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు.
- ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.
- రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు.

బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. హనుమకొండలో ఎంపీ ఈటల రాజేందర్ ఏబీఎన్ మిగతా 2లో

## పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి దూసుకెళ్లిన రైలు.. 11 మంది దుర్మరణం

కార్మికులు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘోర విషాద ఘటన చైనాలోని యునాన్ ప్రావిన్స్ లో చోటుచేసుకుంది.గడిచిన సంవత్సరాల్లో చైనా రైల్వే నెట్వర్క్ లో జరిగిన అత్యంత తీవ్రమైన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది. కున్మింగ్ నగరంలోని లుయోయాంగ్ టౌన్ రైల్వే స్టేషన్లో ఈ ప్రమాదం జరిగింది.భూకంపాలను గుర్తించే పరికరాలను పరీక్షిస్తున్న టెస్టింగ్ రైలు ఒక రైల్వే స్టేషన్లోని వంపు వద్ద వెళ్తుండగా.. అప్పటికే ట్రాక్ పైకి వచ్చిన కార్మికులు దానిని గుర్తించలేదు. రైలు వేగంగా వచ్చి కార్మికులను ఢీ కొట్టడంతో వారు స్పాట్ లో మరణించారని, గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించామని కున్మింగ్ రైల్వే బ్యూరో వెల్లడించింది. ఈ ప్రమాదం కారణంగా పలు రైళ్ల రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోగా.. సహాయక చర్యల అనంతరం వాటిని పునరుద్ధరించినట్లు స్థానిక మీడియా తెలిపింది. ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైల్వే అథారిటీ తెలిపింది.

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

## ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

కాల్పులు జరిపిన ఘటన నేపథ్యంలో.. మూడవ ప్రపంచ దేశాల (అభివృద్ధి పరంగా వెనుకబడిన పేద దేశాలను గతంలో అలా పిలిచేవారు) నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఓ నేషనల్ గార్డ్ చికిత్స పొందుతూ చనిపోయారు. మరోకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక, తాజాగా ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉద్యోగాలు, విద్య, ఆశ్రయం కోసం అమెరికాకు వెళ్లే లక్షలాది మందిపై తీవ్ర ప్రభావం పడనుంది.ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. అమెరికా సాంకేతికంగా పురోగతి సాధించినప్పటికీ, ప్రస్తుత వలస విధానం దేశ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసిందని ఆరోపించారు. "అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి మూడవ ప్రపంచ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తాను. బైడెన్ హయాంలో అక్రమంగా దేశంలోకి వచ్చిన లక్షలాది మంది అనుమతులను రద్దు చేస్తాను. అమెరికాకు ఆస్తిగా కాకుండా భారంగా మారిన వారిని, మన దేశాన్ని ప్రేమించలేని వారిని తొలగిస్తాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.అంతేకాకుండా దేశ పౌరులు కానివారికి అన్ని రకాల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలపై ఆధారపడేవారిని, దేశ భద్రతకు ముప్పుగా మారేవారిని, పాశ్చాత్య నాగరికతకు అనుకూలంగా లేనివారిని దేశం విడిచి పంపిస్తామని హెచ్చరించారు. "ఈ పరిస్థితిని 'రివర్స్ మైగ్రేషన్' ద్వారానే సరిదిద్దగలం" అని ఆయన అభిప్రాయపడ్డారు.కాగా, అమెరికా వలసలను నిలిపివేసిన దేశాల జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా ఖండాలకు చెందిన దేశాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, ఇరాన్, క్యూబా, వెనెజులా, యెమెన్ వంటి దేశాలు ఉండటం గమనార్హం.

వలసలను నిలిపివేసిన 'థర్డ్ వరల్డ్' దేశాల జాబితా ఇదే..

ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్, బురుండి, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, క్యూబా, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లావోస్, లిబియా, సియెర్రా లియోన్, సోమాలియా, సూడాన్, టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనెజూలా, యెమెన్.

## వాస్తవాలు నేను నిరూపిస్తా: కౌశిక్‌రెడ్డి

సవాల్ చేశారు కౌశిక్‌రెడ్డి. వాస్తవాలు చూపిస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావ రాజకీయాల నుంచి తప్పుకుంటారా?, అని ప్రశ్నించారు. లేకపోతే సీఎం రేవంత్‌రెడ్డిలా మాట తప్పుతారా అంటూ విమర్శించారు కౌశిక్‌రెడ్డి. రాష్ట్రంలో మిషన్ భగీరథలో భాగంగా తమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే వాటిని సీఎం రేవంత్ సర్కార్ కూల్చివేస్తుందంటూ కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శంభునిపల్లి-పెద్దపల్లి గుంపుల మధ్య ఉన్న కూలిన చెక్ డ్యామ్‌ను కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు సందర్శించారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. ఆ చెక్‌డ్యామ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడానికి ప్రయత్నించిని పోలీసులు ఇప్పటివరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని విమర్శించారు. ఇసుక మాఫియా కోసం రాత్రికి రాత్రే ఆ చెక్ డ్యామ్‌ను పేల్చివేశారని రైతులు, మత్స్యకారులు చెబుతున్నారని మండిపడ్డారు. అయితే దీనిపై ఎమ్మెల్యే విజయరామారావు స్పందించగా, దానికి కౌశిక్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. చెక్ డ్యామ్‌ను పేల్చేసినట్లు అనుమానాలున్నాయంటూనే వాస్తవాలను చూపిస్తానన్నారు.

## కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీలు

ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## పిల్లలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం అవసరమా?

సీఎం రేవంత్ రెడ్డి ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై స్పందించారు. ముఖ్యమంత్రి గారు.. ఇక నుంచి నేనే సమీక్షలు చేస్తానన్న మీ మాటలేమయ్యాయి? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులేమయ్యాయి? రెండేళ్లలో మీ వద్దనే ఉన్న విద్యాశాఖపై ఎన్ని సార్లు సమీక్షలు చేశారు? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారు? అని హరీశ్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు.మీ మాటలకు విలువ లేదు, ఆచరణకు దిక్కులేదు.. అని ఆయన విమర్శించారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు.. పురుగులన్నం మాకొద్దు అని రోడ్డెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా అసలు నువ్వేం చేస్తున్నట్లు? అని నిలదీశారు. చిల్లర మాటలు.. చీప్ పాలిటిక్స్.. స్కీంలు లేవుగానీ.. ఎందులో చూసినా స్కాంలు, అందిన కాడికి దండుకునే ప్లాన్లు.. వాటాలు, కమీషన్ల కోసం మీటింగులు.. అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే కదా 23 నెలలుగా నువ్వు చేస్తున్నది రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. బడి పిల్లలకు సరిగ్గా అన్నం పెట్టలేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండి ఏం లాభం? అని విమర్శించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా.. మంత్రి హామీ

అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న జగిత్యాల కు చెందిన రిపోర్టర్ మహమ్మద్ షఫీకి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.50 వేల ఆర్థిక సాయం అందించి మరోసారి మంచి మనసును చాటుకున్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సహాయాన్ని అందజేసిన మంత్రి, పాత్రికేయులు తన ఎదుగుదలలో కీలక పాత్ర వహించారని గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆసుపత్రి యాజమాన్యం తో మాట్లాడి చికిత్స త్వరగా జరిగేలా సాధ్యమైనంత బిల్లు తగ్గించేలా ప్రయత్నం చేసినట్లు తెలిపారు.అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల జగిత్యాలలో ఎస్సీ హాస్టల్ లో పిడుగుపాటుకు గురైన విద్యార్థి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ఆ కుటుంబం పై భారం పడకుండా 18 లక్షల రూపాయల బిల్లును తన మంత్రిత్వ శాఖ నుండి చెల్లించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, సీనియర్ పాత్రికేయులు రంగారావు, టీవీ సూర్యం ఇతర యూనియన్ నాయకులు సీనియర్ రిపోర్టర్లు పాల్గొన్నారు

## బీసీ బిల్లుపై ప్రధానితో చర్చలకు సిద్ధం

చర్చకు తీసుకురావాలని ఎంపీలను కోరారు. నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వాలని లేదా ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పెట్టాలని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలు ప్రధానమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర ఎంపీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్‌కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, నగేష్ పాల్గొన్నారు. మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలతోపాటు 12శాఖలకు సంబంధించిన 47అంశాలపై ఇందులో చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకతీతంగా ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంట్‌లో ఎంపీలు అడగాలనుకునే సమాచారాన్ని వీలైనంత త్వరగా అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించాలన్నా, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు ఇవ్వాలన్నా...నిర్దేశిత ఫార్మాట్‌లో సమాచారాన్ని ఎంపీలకు అందిస్తామని వివరించారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలపై గతంలోనే కేంద్రానికి లేఖలు రాశామని గుర్తు చేశారు. ప్రత్యేక విభాగంలో ఆ లేఖలు అందుబాటులో ఉంటాయని, వాటి ఆధారంగా కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి 'తెలంగాణ రైజింగ్-2047' పేరిట విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నామని తెలిపారు. దేశ, విదేశాల్లోని దిగ్గజ కంపెనీల ప్రతినిధులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీలు వేస్తున్నామని, ఆసక్తిగల వారు పేర్లు ఇస్తే కమిటీల్లో సభ్యులుగా వేస్తామన్నారు. ఎంపీలకు తెలిసిన ప్రముఖులు, దిగ్గజ సంస్థల వివరాలు ఇస్తే.. వారినీ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామన్నారు.

కలిసికట్టుగా ముందుకెళ్దాం

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర సమస్యలపై ప్రధాని మోదీని సమష్టిగా కలుద్దామని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రతిపాదించారు. రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎసల సమాచారాన్ని అందిస్తే సంబంధిత మంత్రిని కలిసి లేఖ ఇస్తామన్నారు. రాష్ట్ర ప్రయోజనా ల విషయంలో అందరం కలిసికట్టుగా ముందుకెళ్దామని చెప్పారు. బొగ్గు గనుల విషయంలో అందరం కలిసి ఆ మంత్రిని కలుద్దామన్నారు. దీనిపై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి స్పందిస్తూ రఘునందన్ ప్రతిపాదనలు ఆహ్వానించదగ్గవన్నారు. మహబూబ్‌నగర్ ఎయిర్‌పోర్టు కోసం కేంద్రానికి లేఖ రాయాలని, గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్‌పైనా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే తన నియోజకవర్గంలో లక్ష మందిపై ముంపు ప్రభావం ఉంటుందని ఎంపీ బలరాం నాయక్ చెప్పారు. ములుగు-ఏటూరునాగారం రహదారి మంజూరైనా.. అటవీ, పర్యావరణ అనుమతులు రాకపోవడంతో టెండర్ ఖరారు కాలేదని, ఈ అంశంపై కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనిదినాలు బాగా తగ్గుతున్నాయని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ చెప్పారు. జహీరాబాద్-బీదర్ రహదారి విషయమై కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి 800 ఎకరాలు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిందని, ఇప్పటికే అక్కడ 369 ఎకరాలు అందుబాటులో ఉందని, ఇదీ అందులో అంతర్భాగమా? లేక అదనంగా సేకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ అధికారులు స్పందిస్తూ.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మొత్తం వెయ్యి ఎకరాలపైగా అవసరమని చెప్పారు. వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విషయమై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు సమావేశాల్లో లేవనెత్తాలని కడియం కావ్య అభిప్రాయపడ్డారు.

## బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలి

తెలంగాణభవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి హిల్ట్ పాలసీ పేరుతో మరో భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. మొదట మూసీ భూములు, ఆ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడ్డ రేవంత్ దృష్టి.. ఇప్పుడు హైదరాబాద్‌లోని పారిశ్రామిక భూములను దోచుకోవడంపై పడిందని విమర్శించారు. ఒకప్పుడు ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి పారిశ్రామికవేత్తలు చౌకగా భూములు తీసుకున్నారని, ఇప్పుడు ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టుకునేందుకు రేవంత్‌రెడ్డి అతి తక్కువ ధరకే అనుమతులు ఇస్తూ రియల్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 9,300 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ, ఐదారు వందల మంది కోసం 5 లక్షల కోట్ల రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో సగం డబ్బులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళు తున్నాయని, ఎవరి అబ్బ సొత్తని ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ పాలసీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శుక్రవారం కలిశారు.ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ.. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలని తెలిపారు. అలాగే అత్యధిక స్థానాలు సాధించేలా తీసుకోవాల్సిన వ్యూహంపై మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి తగు సూచనలు, దిశానిర్దేశం చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో కేసీఆర్ హయాంలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. వలసల జిల్లాగా పేరుబడ్డ పాలమూరులో రివర్స్ మైగ్రేషన్ సాధ్యమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన 10 శాతం పనులను కూడా రేవంత్‌రెడ్డి పూర్తి చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం, ప్రాజెక్టులకు మామగారి పేరు పెట్టుకోవడం తప్ప.. ఇప్పటివరకు రైతులకు చుక్కనీరు కూడా ఇవ్వలేదన్నారు. ఎన్‌టి.రామారావు వంటి మహానాయకుడే కల్వకుర్తిలో ఓడిపోయారని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని కార్యకర్తలకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధిక వ్యవసాయ పంపుసెట్లు ఉన్న ప్రాంతమని, అక్కడ కరెంట్ కష్టాలు లేకుండా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి 24 గంటల కరెంట్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కోతలు, రైతుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వంపైన లేనంత ప్రజావ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని, ప్రజల వెంట మనం ఉంటే.. వారే తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుంటారని చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతోపాటు, క్షేత్రస్థాయిలో పార్టీ కమిటీలను వేసుకోబోతున్నట్టు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, అవినీతి, హామీల వైఫల్యంపై ప్రజల్లోకి వెళ్లేలా కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

### బీఆర్ఎస్వీ విభాగం పాటను ఆవిష్కరించిన కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్వీ విభాగం పాటను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ పాటను బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగారం ప్రశాంత్ రూపొందించారు. గురువారం నందినగర్ కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు పడాల సతీష్, బీఆర్ఎస్వై రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, బీఆర్ఎస్వీ నేతలు పాల్గొన్నారు.

## అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు అద్భుతాలు సృష్టిస్తున్నాయి

ఒక అపూర్వ ఘట్టానికి సాక్ష్యంగా నిలిచిందని, విప్లవాత్మక విధానపరమైన మార్పుల ప్రభావంతో ప్రైవేట్ సంస్థలు ఈ రంగంలో దూసుకెళుతున్నాయని చెప్పారు. ఉపగ్రహ ప్రయోగాల విషయంలో దేశం అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి చేరుకుంటుందని, ఈ శతాబ్దం జెన్‌జీదేనని అన్నారు. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ తయారీ సంస్థ 'స్కై రూట్'శంషాబాద్‌లో నిర్మించిన భారీ కార్యాలయం 'ఇన్ఫినిటీ క్యాంపస్'ను ప్రధాని గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ కార్యాలయంలోనే స్కైరూట్ తన మొట్టమొదటి ఆర్బిటల్ వెహికల్ 'విక్రమ్%-%1'ను తయారు చేసింది. ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా విక్రమ్-1ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.

దేశ ప్రయోజనాలకు యువత పెద్దపీట

'స్కైరూట్ కంపెనీ కార్యాలయం 'ఇన్ఫినిటీ క్యాంపస్'దేశ యువశక్తికి, కొత్త ఆలోచనలకు, సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తోంది. యువతరం రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. సృజనాత్మకంగా ఆలోచిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగే ప్రయత్నం చేస్తోంది. దేశ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణిస్తోంది. అంతరిక్ష రంగమూ దీనికి భిన్నమేమీ కాదు. ఇద్దరు, ముగ్గురు జెన్%-%జీలతో మొదలైన స్టార్టప్‌లు చాలా తక్కువ వనరులతోనే అద్భుతాలు సృష్టిస్తున్నాయి. స్కైరూట్ సంస్థ వ్యవస్థాపకులు పవన్‌కుమార్ చందన, నాగ భరత్ డాకాలు దేశ యువతకు స్ఫూర్తినిస్తున్నారు. జెన్%-%జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్లు, సైంటిస్టులు రాకెట్ల చోదక వ్యవస్థలు మొదలుకొని కాంపోజిట్ మెటీరియల్స్, ఉపగ్రహ వ్యవస్థలు, రాకెట్లకు సంబంధించిన కొత్త కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఇలాంటివి కనీసం ఊహకు కూడా అందేవి కాదు. అందుకే 21వ శతాబ్దం దేశ జెన్%-%జీదేనని విశ్వసిస్తున్నా..'అని ప్రధాని చెప్పారు.

అణుశక్తి రంగమూ ప్రైవేటీకరణ..

'భారత అంతరిక్ష రంగ ప్రస్థానం చాలా చిన్న స్థాయిలో మొదలైంది. సైకిళ్లపై రాకెట్ విడిభాగాలను మోసుకెళ్లే స్థితి నుంచి ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన లాంచ్ వెహికల్‌ను తయారు చేయగల స్థాయికి చేరగలిగాం. ఈ ప్రస్థానం పరిమితమైన వనరులతోనే మొదలైనప్పటికీ వృద్ధి మాత్రం దేశ శాస్త్రవేత్తల సంకల్ప బలానికి నిదర్శనంగా నిలిచింది. గడచిన దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా అంతరిక్ష రంగంలోనే 300కు పైగా స్టార్టప్‌లు వెలిశాయి. సమాచార, వాతావరణ అంచనాలు, వ్యవసాయం, అర్బన్ ప్లానింగ్‌లతో పాటు దేశ భద్రతలోనూ అంతరిక్ష రంగం విస్తృత వినియోగంలోకి వచ్చింది. దేశీ అంతరిక్ష రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి వ్యక్తమవుతోంది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీలను అనుమతించడం ద్వారా సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకుని సమీప భవిష్యత్తులో అణుశక్తి రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులేస్తున్నాం..'అని మోదీ వెల్లడించారు.

గ్లోబల్ స్పేస్ పవర్‌గా భారత్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశం గ్లోబల్ స్పేస్ పవర్‌గా ఎదిగిందని, 400కు పైగా ప్రైవేటు స్టార్టప్స్, 2 వేలకు పైగా ఎంఎస్ఎంఈలు, 50 పరిశోధనా కేంద్రాలు స్పేస్ రంగానికి ఊతమిస్తున్నాయని చెప్పారు. ఇవాళ రూ.70 వేల కోట్ల విలువైన భారత స్పేస్ ఎకానమీ.. 2033 నాటికి రూ.4 లక్షల కోట్లకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ ఏరో స్పేస్ తయారీ రంగంలో పెట్టుబడులకు భారీగా ముందుకు వస్తున్నారని, 2020లో ప్రధాని మోదీ సంస్కరణలు తీసుకొచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ,4500 కోట్ల మేర ప్రైవేటు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రెండు నెలల్లో విక్రమ్-1 ప్రయోగం స్కైరూట్ సొంతంగా తయారు చేసిన ఆర్బిటల్ వెహికల్ 'విక్రమ్%-%1'ను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సాయంతో రెండు నెలల్లో ప్రయోగించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన పవన్‌కుమార్ చందన తెలిపారు. 2018లో దేశంలోనే మొట్టమొదటి సబ్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-ఎస్'ప్రయోగం విజయవంతం కావడాన్ని ప్రస్తావిస్తూ.. కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష రంగంలో ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యానికి ఓకే చెప్పడం వల్లనే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు నాగ భరత్ డాకా, వ్యోమగామి శుభాంశు శుక్లా, ఇన్‌స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం కర్ణాటకలోని ఉడిపిలో లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉడుపిలోని శ్రీ కృష్ణ మఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు ప్రధాని మోదీ రోడ్‌షో నిర్వహించారు. కృష్ణుడి గర్భగుడి ముందు ఉన్న సువర్ణ తీర్థ మంటపాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా పవిత్ర కనక కవచం (బంగారు కవచం )ను అందించారు.

## కాళేశ్వరంతో కామారెడ్డికి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలే

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో ఇక్కడి ప్రాంతానికి ఉపయోగం లేకపోవడంతో ఈ ప్రాజెక్టు పనులను కొనసాగిస్తారా..? ప్రత్యామ్నాయంగా కామారెడ్డికి నీళ్లు తెస్తారా..అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్యాకేజీ 21, 22 ద్వారా కాంట్రాక్టర్లకే డబ్బులు వచ్చాయి తప్పితే ప్రజలకు మేలు మాత్రం శూన్యమేనన్నారు. నన్ను కుట్ర చేసి కుటుంబం నుంచి దూరం చేశారని, ఈ విషయంలో చాలా బాధపడ్డానని, నన్ను పంపించిన వారు శునకానందం పొందారని, మరో కుటుంబమైన నా తెలంగాణ కోసమే ధైర్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో మొదటి ద్రోహి బీజేపీ, రెండో ద్రోహి కాంగ్రెస్ అన్నారు. మా కుటుంబం ఉద్యమం, రాజకీయం అనే కమిట్మెంట్ ఉన్న కుటుంబం అన్నారు. ప్రజలను, కుటుంబాన్ని వేర్వేరు చూసే పరిస్థితి లేదన్నారు. నన్ను కుటుంబం నుంచి దూరం చేసే కుట్రలో సస్పెండ్ చేయించారన్నారు. అందుకు బాధగా ఉందని, సస్పెండ్ చేయించిన వారు శునకానందం పొందవచ్చు కానీ మరో కుటుంబం అనుకునే తెలంగాణ కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు నా పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ బాధపడ్డా అన్నారు. తెలంగాణ అనే మరో కుటుంబం నాకు ఉందని, వారి కోసం ధైర్యంగా పనిచేస్తా అన్నారు. ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉందని, ఇక్కడ నుంచే కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు.ఇక్కడి లీడర్లు చెబితే నమ్మరని కర్ణాటక సీఎం సిద్ధిరామయ్యను తీసుకొచ్చి హామీలు ఇప్పించారన్నారు. కానీ అదే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు వాళ్ల మాటలు నమ్మి గెలిపించారని గుర్తు చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహం, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళ టీచర్ దినోత్సవం చేసేలా చేశామని తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ యథావిధిగా అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. మా పోరాటం ఫలితంగా మేము మూడు బిల్లులు అడిగితే రెండు బిల్లులు తెచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ రెండు బిల్లులు కూడా రాష్ట్రపతి వద్ద ఆగిపోయాయన్నారు. ఆ తర్వాత మేము రైల్ రోకో చేస్తామని వార్నింగ్ ఇస్తే మళ్లీ ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. కానీ ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్దే ఆగిపోయిందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో జాగృతి ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ఎంబీసీలకు మినిస్ట్రీ ఇస్తామని ప్రకటించి దాని జోలికి కూడా పోలేదన్నారు.నాయి బ్రాహ్మణులు, రజకులకు ఇచ్చిన ఫ్రీ కరెంట్ బంద్ పెట్టారని, 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వాళ్లకు ఫీజు రీయింబర్స్ మెంట్ అన్నారని, ఇప్పుడు ఫీజు చెల్లించకపోవటంతో బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బాధ పడుతున్నారన్నారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్నారని అదెక్కడా లేదన్నారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లతో బడ్జెట్ పెడతామని చెప్పారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ఏడాదిలో బీసీలకు 9 వేల కోట్లే బడ్జెట్ పెట్టిందని, అందులో సగం మాత్రమే ఖర్చు చేశారన్నారు. రెండో ఏడాది 11 వేల కోట్లు బడ్జెట్ పెడితే కనీసం పావు వంతు కూడా ఖర్చు చేయలేదన్నారు.కనీసం రాజీవ్ యువ వికాసం లోనైనా పెద్ద ఎత్తున బీసీలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎంబీసీ లకు కార్పొరేషన్ అన్నారని, దాని ఊసే లేదన్నారు. అన్ని కులాలకు ఫెడరేషన్లు అని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని బీసీ ద్రోహిగా మేము ఇప్పటికే ప్రకటించామన్నారు. ఆయన ఇప్పటి వరకు కూడా ప్రధాని మోడీకి ఈ అంశంపై ఒక్క లేఖ రాయలేదన్నారు. అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి

## ఇంత జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉన్నారేం?

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు ఊపిరి తీసుకోలేని పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నారని.. ఇంత జరుగుతున్న ప్రధాని మోదీ ఏం పట్టనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. వాయు కాలుష్యంపై కొందరు పర్యావరణవేత్తలతో రాహుల్ గాంధీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తీవ్రతరమవుతోంది. పేద, ధనిక అన్నివర్గాల వాళ్లు కాలుష్యం బారిన పడుతున్నారు. నేనూ ఢిల్లీ వాయి కాలుష్యం బాధితుడినే. విషపూరిత వాయువులతో పిల్లలు ఊపిరి ఆడక అవస్థలు పడుతున్నారు అని అన్నారాయన. "మోదీగారూ.. భారతదేశపు పిల్లలు మన కళ్ల ముందే ఊపిరాడక ఇబ్బంది పడుతున్నారు. ఇంత జరుగుతున్నా మీరు ఎలా మౌనంగా ఉండగలరు? ఈ అంశంపై అత్యవసరంగా స్పందించాల్సిన అవసరం మీ ప్రభుత్వానికి లేదా? ఒక ప్రణాళిక లేదు, బాధ్యతంటూ లేదా?" అంటూ ప్రధానిని ఉద్దేశించి ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారాయన. ఇప్పటికైనా ప్రభుత్వాలు కలుగజేసుకోవాలి. కాలుష్యాన్ని కారకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి. ఢిల్లీ వాయు కాలుష్య సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలి అని డిమాండ్ చేశారాయన. ఈ సందర్భంగా కొందరు చిన్నారుల తల్లులు ఆందోళన వ్యక్తం చేసిన వీడియోలను రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.మరోవైపు.. వాయు కాలుష్యం సోర్స్ నుంచే అరికట్టాలన్న పర్యావరణవేత్తలు.. చిన్నారులు ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు. గత రెండు వారాలుగా ఢిల్లీ వాయు నాణ్యత దారుణంగా క్షీణిస్తూ వస్తోంది. ఈ పరిణామాలపై దేశసర్వోన్నత న్యాయస్థానం కూడా ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో పిల్లలను పరిస్థితులు చక్కబడేదాకా స్పోర్ట్స్ ఈవెంట్స్‌కు దూరంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది కూడా. ఢిల్లీలో పెరుగుతున్న వాయి కాలుష్యంపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ఓ వీడియోను ఇవాళ(శుక్రవారం) విడుదల చేశారు. తాను కలిసిన ప్రతి ఒక్కరూ కూడా ఢిల్లీ పొల్యూషన్ గురించే చెబుతున్నారని గుర్తు చేశారు. తమ బిడ్డలు విషపూరిత గాలి పీల్చుకుంటూ పెరుగుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. 'ప్రధాని గారు.. మన దేశంలోని పిల్లలు మన ముందే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు' అంటూ మోదీని ఉద్దేశిస్తూ వీడియోలో చెప్పుకొచ్చారు. మీరు దీనిపై ఎలా మౌనంగా ఉండగలరు అని ప్రధాని మోదీని ప్రశ్నించారు. ఢిల్లీ పొల్యూషన్‌పై మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఢిల్లీ కాలుష్యంపై మోదీ ప్రభుత్వానికి ఓ ప్రణాళిక లేదని.. జవాబుదారీతనం అసలు లేదని విమర్శలు గుప్పించారు. ఢిల్లీ వాయు కాలుష్యంపై తక్షణ, వివరణాత్మకంగా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిమ్స్ ఆసుపత్రిలో రవీందర్‌ను పరామర్శించిన మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష .



**నిర్మల్ / నవంబర్ 29 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్నమాజీ మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని, అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ అయనమాట్లాడుతూ రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

## వేల్పూర్: ఎన్నికల కోడ్ పై ప్రజలతో పోలీసుల అవగాహన సదస్సు



**పోరు తెలంగాణ: (ప్రతినిధి- చాట్ల జితేంద్ర, వేల్పూర్):** స్థానిక ఎన్నికల సమరం సమీపిస్తున్న వేళ వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో శనివారం వేల్పూర్ పోలీసులు గ్రామ ప్రజలతో ఎన్నికలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ రావు మరియు నారాయణ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉంది కాబట్టి రూ.50 వేలకు మించి నగదు తీసుకుపోవద్దని ఒకవేళ తీసుకపోతే ఇబ్బందులు ఎదురుకుంటారని,అలాగే టెండర్ వేసి ఏకగ్రీవం చేయరాదని, చేస్తే కేసులు నమోదు కావచ్చని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు కోర్స రమేష్



**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి** ::సురేష్ మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన కోరం నాగేశ్వరరావు గత పది రోజుల క్రితం కిడ్నీ వ్యాధితో మరణించినారు. విషయం తెలుసుకున్న గ్రామ నాయకులు కోర్స రమేష్ కుటుంబాని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు ఇసుకల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం, మలకం నాగరాజు, కల్తీ హనుమంతరావు, కుంజ సతీష్, ఈసం రవీందర్, మందరకల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు

## రాజా బ్రహ్మం కు చిరు సన్మానం



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** విశ్వకర్మ ముద్దు బిడ్డ నిజాయతికి మారుపేరు సిహెచ్ . రాజబ్రహ్మం డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్ )పెద్దపల్లి కి ప్రమోషన్ పై వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి వారిని జిల్లా విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ మాతృ సంఘము ఆధ్వర్యంలో పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కట్ట రాజనందము, జిల్లా కోశాధికారి నాగవెల్లి శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొజ్జ మోహనచారి, జిల్లా ఉపాధ్యక్షులు అలువోజు నర్సింహాచారీ, జిల్లా కార్యదర్శి మడుపు అంజయ్య, పట్టణ మను అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలపై వినతి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** ఉత్తర తెలంగాణ జిల్లాలోని రైల్వే సమస్యలు, డిమాండ్ల పై శుక్రవారం సాయంత్రం రైల్ నిలయంలోని ఉన్నతాధికారులను (సీపీటీమ్, ఏడిఆర్ఎం)కలిసినట్టు నార్త్ తెలంగాణ రైల్వే ఫోరమ్ ప్రధాన కార్యదర్శి కలవేని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియచేశారు. కాజిపేట్ నుండి నిజామాబాద్ ,ముంబయి కి కొత్త రైళ్లు , అదే విధంగా పొత్కపల్లి, కొలనూర్ లో అజ్ని రైలు, ఓదెల లో తిరుపతి స్పెషల్స్, పెద్దపల్లి లో ఏ పి సంపర్క్ రైలు హల్టింగ్స్ తో పాటు వివిధ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.

## విద్యార్థులకు బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించిన మేనేజర్



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ కామర్స్ విద్యార్థులు గ్రామీణ బ్యాంకును శనివారం సందర్శించడం జరిగినది. బ్యాంకు మేనేజర్ రవి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంక్ అవగాహన కల్పించడం జరిగినది. డబ్బు ఏ విధంగా జమ చేయాలి, ఏ విధంగా తీసుకోవాలి, డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు, కే వై సీ,సైబర్ నేరాలు,ఓవర్ డ్రాఫ్ట్, ఫిక్సిడ్ డిపాజిట్, కరెంట్ అకౌంట్, ఇతర విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది,ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చరర్ మురళి, ఎకనామిక్స్ లెక్చరర్ రాజేష్, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సోమర్ పేట్ మాజీ ఎంపీటీసీ నీటి సంఘం చైర్మన్ బండారి పుష్ప రవీందర్ .


ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూక్యా జాన్సన్ నాయక్ .



**పోరు తెలంగాణ ప్రతినిధి నవంబర్ 29:** బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ బిర్నంది సోమార్‌పేట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ నీటి సంఘం చైర్మన్ బండారి పుష్ప రవీందర్ . బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . కొత్తగా చేరిన నాయకులను అభినందిస్తూ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బండారి లక్ష్మీరాజం సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ చూపుతున్న కట్టుబాటు, శ్రద్ధే తమ చేరికకు ప్రధాన కారణమని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.అవసర సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భూక్యా జాన్సన్ నాయక్ . ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఈ చేరికలు మరింత బలాన్నిస్తాయని, గ్రామ%-%వార్డు స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెక్కొండ మండలంలో నామినేషన్లకు 14 క్లస్టర్ సెంటర్లు ఏర్పాటు

**పోరు తెలంగాణ నెక్కొండ నవంబర్ 29:** నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలకు 14 క్లస్టర్ల ఆధారంగా వార్డు, సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు ఏర్పాటు సిద్ధం చేసిన అధికారులు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల కోసం ఏర్పాటు చేసిన 14 క్లస్టర్ సెంటర్ల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 39 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు సంబంధిత క్లస్టర్ సెంటర్ల వద్ద స్వీకరించ బడనున్నాయి. ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఎంపీడీవో యసం లావణ్య తెలిపారు.క్లస్టర్ వారీగా గ్రామాలు %-% వార్డు సంఖ్యలు: అలంకానిపేట్ క్లస్టర్ అలంకానిపేట 10 వార్డులు ,బొల్లికొండ 10 వార్డులు రెడ్డియనాయక్ తండా 8 వార్డులు, అమీన్‌పేట్ క్లస్టర్, అమీన్‌పేట్ 8 వార్డులు, పనికర 8 వార్డులు, రామన్నకుంట తండా 8 వార్డులు, టేకులకుంట తండా 8 వార్డులు, అప్పలరావుపేట క్లస్టర్, అప్పలరావుపేట 10 వార్డులు, తోపనపల్లి 10 వార్డులు, వెంకటాపురం 10 వార్డులు బంజారపల్లి క్లస్టర్, బంజారపల్లి 8 వార్డులు, లవుడియా వాగ్య నాయక్ తండా 8 వార్డులు, చంద్రుగొండ క్లస్టర్, చంద్రుగొండ 10 వార్డులు, గొల్లపల్లి 10 వార్డులు, మూడుతండా 8 వార్డులు, దీక్షకుంట క్లస్టర్, దీక్షకుంట 10 వార్డులు, దేవుని తండా 8 వార్డులు, సీతారాంపురం 6 వార్డులు, ముదిగొండ క్లస్టర్, తండా 8 వార్డులు, ముదిగొండ 8 వార్డులు, గుండ్రపల్లి క్లస్టర్, గుండ్రపల్లి 10 వార్డులు, కసాన తండా 8 వార్డులు, మడిపల్లి 8 వార్డులు, నాగారం క్లస్టర్, నాగారం 10 వార్డులు నక్కలగుట్ట తండా %-% 8 వార్డులు, కాగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ క్లస్టర్లు నెక్కొండ 14 వార్డులు నెక్కొండ తండా ఆరువార్డులు పత్తిపాక 8 వార్డులు, పెద్ద కొరుపోలు క్లస్టర్లో పెద్ద కొరుపోలు 10 వార్డులు, వెంకట తండా 8 వార్డులు, రెడ్లవాడ క్లస్టర్లు అజ్మీర మంగ్య తండ 8 వార్డులు, గొట్లకొండ ఎనిమిది వార్డులు, రెడ్లవాడ 10 వార్డులు, సాయి రెడ్డి పల్లి క్లస్టర్లో మహబూబ్ నాయక్ తండ 8 వార్డులు, పిట్ట కాలు బోడు తండా ఎనిమిది వార్డులు, సాయి రెడ్డిపల్లి ఎనిమిది వార్డులు, సూరిపల్లి క్లస్టర్ లో చెరువు ముందరి తండా ఎనిమిది వార్డులు, చిన్న కొరుపోలు 8 వార్డులు, సూరిపల్లి 10 వార్డులు. ఎంపీడీవో యసం లావణ్య మాట్లాడుతూ కేటాయించిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వెయ్యాలని ప్రజల సౌకర్యార్థం క్లస్టర్లుగా నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లుగ పోటీ చేసేవారు నామినేషన్



2nd Ordinary Election to Gram ...

Details of Nomination Centers

| Sl.No | Name of the Mandal | Name of the Nomination Cluster headqurter | Name of the GP covered | No of Wards |
|---|---|---|---|---|
| 1 | Nekkonda | Alankhanipet | Alakhanipeta | 10 |
| 2 | | | Bollikonda | 10 |
| 3 | | | Redyanayak Thanda | 8 |
| 4 | Nekkonda | Ameenpet | Ameenpet | 8 |
| 5 | | | Panikera | 8 |
| 6 | | | Ramannakunta Thanda | 8 |
| 7 | | | Tekula Kunta Thanda | 8 |
| 8 | Nekkonda | Appalraopet | Appalaraopeta | 10 |
| 9 | | | Thopanapally | 10 |
| 10 | | | Venkatapur | 10 |
| 11 | Nekkonda | Banjarupally | Banjarapally | 8 |
| 14 | | | Lavudya Vagya Naik Thanda | 8 |
| 12 | Nekkonda | Chandrugonda | Chandrugonda | 10 |
| 13 | | | Gollapally | 10 |
| 15 | | | Mood Thanda | 8 |
| 16 | Nekkonda | Deekshakunta | Deekshakunta | 10 |
| 17 | | | Devuni Thanda | 8 |
| 20 | | | Seetharampuram | 6 |
| 18 | Nekkonda | Mudigonda | Harichand Thanda | 8 |
| 19 | | | Mudigonda | 8 |
| 21 | Nekkonda | Gundrapelli | Gundrepalli | 10 |
| 22 | | | Kasna Thanda | 8 |
| 23 | | | Madipally | 8 |
| 24 | Nekkonda | Nagaram | Nagaram | 10 |
| 25 | | | Nakkalagutta Thanda | 8 |
| 26 | Nekkonda | Nekkonda | Nekkonda | 14 |
| 27 | | | Nekkonda Thanda | 6 |
| 28 | | | Pathipaka | 8 |
| 29 | Nekkonda | Peddakorpol | Peddakorpolu | 10 |
| 30 | | | Venkatnaik Thanda | 8 |
| 31 | | | Ajmeera Mangya Thanda | 8 |
| 32 | Nekkonda | Redlawada | Gotlakonda | 8 |
| 33 | | | Redlawada | 10 |
| 34 | | | Mahbubnaik Thanda | 8 |
| 35 | Nekkonda | Saireddypalle | Pittakalabodu Thanda | 8 |
| 36 | | | Saireddipalle | 8 |
| 37 | | | Chervu Mundari Thanda | 8 |
| 38 | Nekkonda | Suripalle | Chinnakorapolu | 8 |
| 39 | | | Suripalle | 10 |

Asst. Dist. Election Authority & M.P.D.O. - Nekkonda

వేయాలని ఆమె అన్నారు.

## ఆశయంతో ఉన్న సిపిఎం అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేస్తారు




జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్

**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల సిపిఎం పార్టీ కార్యాలయంలోని సమావేశంలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 17న జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇవాళ గ్రామాలలో ఏకగ్రీవాల పేరుతో జరుగుతున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని అపఅహస్యం చేస్తున్నాయని జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న ఏకగ్రీవాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎన్నికల అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల వల్ల కులం, డబ్బు ప్రతిపాదన కేవలం పెత్తందారులకు ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం ఉంటుందని అన్నారు. ఏకగ్రీవం వల్ల ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు వేసే హక్కును ఎన్నికల్లో పోటీ చేసే ప్రజాప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకగ్రీవాల పేరుతో ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని దూరం చేసి ప్రజాస్వామ్య వ్యవస్థనే అపహాసం చేస్తున్నారని అన్నారు.లక్షలు, ఖర్చుపెట్టి ఏకగ్రీవ లు చేసుకున్న అభ్యర్థులు గ్రామ అభివృద్ధికి ఏం కృషి చేస్తారని ప్రశ్నించారు ఏకగ్రీవాలు జరుగుతున్న గ్రామాలలో ప్రజలందరూ పాల్గొనడం లేదని కేవలం కొంతమంది మాత్రమే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి ఏకగ్రీవాలు జరగకుండా ఎన్నికల సంఘం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా జూలూరుపాడు మండలంలో అన్ని గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు వి చందర్ రావు,గార్లపాటి వెంకటి, కనక రత్నం,జె రాధాకృష్ణ, దారావత్ రమేష్,బోడ అబిమిత్ర, బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం

**నిర్మల్ / నవంబర్ 29 ( పోరు తెలంగాణ న్యూస్ )** జిల్లా ప్రతినిధి: నూతన డిసిసి అధ్యక్షులు గా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బుజ్జి పటేల్ ను శుక్రవారం రోజు ఉట్నూరులోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలో గల పాకుపట్ల గ్రామంలో భూమి సమస్య గురించి దళిత సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోర పుష్ప భర్త బోర శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులైన బోర గంగాధర్, బోర శ్రీధర్ లను ఇటీవల పాకుపట్ల గ్రామ విడీసీ సభ్యులు అందరూ కలిసి గ్రామ బహిష్కరణ చేశారు. గ్రామ బహిష్కరణకు గురైన దళితులకు గ్రామంలో ఏ వర్గానికి చెందిన



వారైనా సరే వీరితో ఎవ్వరు మాట్లాడవద్దని వీరి పొలం పనులకు ఎవ్వరూ పోకూడదని వీరికి ఎవ్వరు హార్వెస్టర్లు మోటార్లు ట్రాక్టర్లు అద్దెకు ఇవ్వవద్దని గ్రామ ఆటోలలో ఎక్కనివ్వొద్దని వీరికి గ్రామంలో ఎవరైన సహకరించిన వీరితో మాట్లాడిన 20వేల జరిమానా విధించబడునని హెచ్చరికలు జారీ చేశారు. ఈ విషయాలను డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు తెలియజేయడం జరిగింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి సోన్ పోలీస్ స్టేషన్ సీఐ తో జరిగిన సంఘటనను ఫోను ద్వారా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని తెలియపరిచారు అన్యాయాలకు అవమానాలకు గురైన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, బాధిత కుటుంబ సభ్యులు బోర శ్రీనివాస్, బోర శ్రీధర్, బోర గంగాధర్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో కలమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థినికి ప్రథమ స్థానం



**పోరు తెలంగాణ జన్నారం ప్రతినిధి నవంబర్ 29:** జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన సైన్స్ సెమినార్ లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అనే అంశంలో కలమడుగు ఉన్నత పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని మంతెన అభిజ్ఞ మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య చేతుల మీదుగా బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా జన్నారం మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కట్ట రాజమౌళి జిల్లా మొదటి స్థానం సాధించిన విద్యార్థిని మంతెన అబిజ్ఞ ను మరియు గైడ్ టీచర్ ముల్కల్ల తిరుపతి ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన 'దీక్ష దివస్' కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ .

**పోరు తెలంగాణ ప్రతినిధి నవంబర్ 29:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్‌లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో 'దీక్ష దివస్'లో కార్యక్రమంలో ముధోల్, నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల సమన్వయకర్తలు. నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ . పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ సాధకులు బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు . చిత్ర పటానికి పాలాభిషేకం





చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ "కేసీఆర్ గొప్ప దీక్ష 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదం వెనుక ఉన్న నిజమైన ఉద్యమశక్తి కారణంగానే ఈ రోజు మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లభించింది" అన్నారు అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి చేపట్టిన కేసీఆర్ మహోన్నత దీక్షను ఎప్పటికీ మరువలేమని, ఆ త్యాగమే తెలంగాణ చరిత్రలో అక్షరాలా స్వర్ణాక్షరాల్లో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం చూపిన ఈ 'దీక్ష దివస్' ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపే రోజు అని, ఈ స్ఫూర్తిని తరతరాలకు చేరవేసే బాధ్యత మనందరిది అని జాన్సన్ నాయక్ . పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజవర్గాల సమన్వయకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ పోటీ దారుడ జర భద్రం




**పోరు తెలంగాణ నల్లబెల్లి:** సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నిర్ణీత పరిమితికి మించి ఎక్కువ ఖర్చు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చు పరిమితులను ఉల్లంఘించడం నిరూపించబడితే, ఆ అభ్యర్థి గెలిచినప్పటికీ అతని ఎన్నిక చెల్లదని ప్రకటించి, రద్దు చేసే అవకాశం ఉంది. అనర్హత ): ఎన్నికల వ్యయానికి సంబంధించిన తప్పుడు లెక్కలు సమర్పించినా లేదా పరిమితికి మించి ఖర్చు చేసినా, సంబంధిత రాష్ట్ర ఎన్నికల సంఘం ( అభ్యర్థిని కొంత కాలం పాటు (ఉదాహరణకు 3 లేదా 6 సంవత్సరాలు) ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హునిగా ప్రకటించవచ్చు. జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు: ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘించినందుకు జరిమానా విధించవచ్చు లేదా చట్టపరమైన ఇతర చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పదవీచ్యుతి ( ఒకవేళ అభ్యర్థి పదవిలో ఉండి ఈ ఉల్లంఘనలు రుజువైతే, వారిని పదవి నుండి తొలగించే అధికారం కూడా ఎన్నికల సంఘానికి ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను సరిగ్గా నమోదు చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితిలోనే ఉండేలా జాగ్రత్తపడటం చాలా ముఖ్యం.

## విద్యా సామర్థ్యాలను పరిశీలించిన రాష్ట్ర విద్యా విషయక పర్యవేక్షణ అధికారి



**ముధోల్, నవంబర్ 29 (పోరు తెలంగాణ న్యూస్)** ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను శ్రీ సరస్వతీ విద్యాపీఠం రాష్ట్ర విద్యా విషయక పర్యవేక్షణ అధికారి ( శైక్షణిక్ ప్రముఖ్) నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, మరియు జోనల్ విద్యా విషయక పర్యవేక్షణ అధికారి ( శైక్షణిక్ ప్రముఖ్) కలిమహంతి వేణుమాధవ్ పర్యటనలో భాగంగా పాఠశాలను సందర్శించి ఉదయం ప్రార్థన నుండి సాయంత్రం శారీరక్ వరకు పాఠశాలలోనే ఉండి ఉన్నత తరగతులలోని విద్యార్థుల విద్యా సామార్థ్యాలను పరిశీలించి సమీక్ష సమావేశం మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో వీరి తో పాటు పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ ప్రధానాచార్యులు సారథి రాజు ఆచార్యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మలను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న



**కొత్తగూడెం నవంబర్ 29 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్న శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను మర్యాదపూర్వకంగా కలిశారు . ఆమె మంత్రులనుశాలువ కప్పి ఘనంగా సన్మానించారు భద్రాద్రి జిల్లాలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని, కార్యకర్తల మనోభావాలకి అనుగుణంగా నడుచుకుంటు అందరిని సమన్వయం చేసుకుని ముందుకు పోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అన్నీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ పాల్గొన్నారు.


# మృతి ని కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత



**పోరు తెలంగాణ పెద్దపల్లి టౌన్ ప్రతినిధి, కిరణ్:** పెద్దపల్లి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న పైలెట్ సతీష్ ఇటీవల అకాల మరణం చెందటంతో మృతుడి కుటుంబానికి ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసె సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ తెలంగాణ ఇంచార్జ్ సుధాకర్,హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు కిషోర్,రవీంద్ర ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కు ను అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే అత్యవసర సేవల్లో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వహణ అధికారి మేనేజర్ జనార్ధన్,పెద్దపల్లి జిల్లా జంపాల కుమారస్వామి పాల్గొన్నారు.

# పాల్వంచ అయ్యప్ప దేవస్థానంలో ఘనంగా మండల పూజలు.





**కొత్తగూడెం ఆర్సి,నవంబర్29(పోరుతెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పాల్వంచ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మండల పూజలు కేరళ తంత్రులచే ఘనంగా నిర్వహించారు మండల పూజల్లో భాగంగా స్వామి వారికి విశిష్టమైన పూజలు మరియు బొల్లూరు గూడెం రామాలయం నుండి పాల్వంచ పట్టణ పురవీధులలో నగర సంకీర్తన కార్యక్రమం కేరళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం అగ్నిగుండ కార్యక్రమం లో అయ్యప్ప మాలదారులు వందలాదిగా పాల్గొని అయ్యప్ప భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే వర్ధంతి నీ పురస్కరించుకొని హెడ్మాస్టర్ రామకృష్ణ తో రావి మొక్క నాటించిన వన ప్రేమికుడు



**పోరు తెలంగాణ నెక్కొండ నవంబర్ 29:** ఈరోజు వరంగల్ జిల్లా నెక్కొండ బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సమక్షంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్కను పాఠశాలలో నాటించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామకృష్ణ మొక్కల సంరక్షణ కొరకు ఒక యజ్ఞం లా చేస్తున్న సమ్మయ్య కృషిని అభినందించి భవిష్యత్తులో వారు మరిన్ని అవార్డులు పొందాలని కోరుతూ ధన్యవాదాలు తెలిపినారు. వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కను మహా వృక్షంగా చూడాలని ఆకాంక్షిస్తూ జ్యోతిబాపూలే ఆ మహానుభావునికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ మరియు ఉపాధ్యాయురాలు రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



**చందుర్తి, నవంబర్ 29,పోరు తెలంగాణ:** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ గడువు శనివారం ముగిసింది.చందుర్తి మండలంలో ఆయా గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా పోటీచేసి అభ్యర్థులు భారీగా శనివారం సాయంత్రం 6 గంటల 30 నిముషాల వరకు బారులు తీరారు.పోటీకి కావలసిన పత్రాలను సిద్ధం చేసుకొని క్యూ లైన్ లో నిలబడి అభ్యర్థులు నామినేషన్ వేసారు. కిష్టంపేట గ్రామం లో రిజర్వేషన్ ఎస్ సి జెనరల్ రావడం తో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేసారు.అందులో కొమ్ము రమేష్ కు మాజీ సర్పంచ్ చేసిన అనుభవం ఉండగా, మొకాన పెల్లి దేవరాజు మంజుల కు గతంలో ఎంపిటిసి గా కొనసాగిన అనుభవం ఉంది. బండ మల్లేశం కు వార్డు మెంబర్ గా, యూత్ లీడర్ గా పాలొయింగ్ ఉంది. ఈ త్రిముఖ పోరులో సర్పంచ్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ నామినేషన్ దాఖలు



**చందుర్తి, నవంబర్ 29, పోరు తెలంగాణ:** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. అతి పిన్న వయసులోనే ప్రజల హక్కుల కోసం పోరాడిన రమేష్, 2006లో సర్పంచ్ గా ఎన్నికై గ్రామానికి పలు సేవలు అందించారు. పుట్టిన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, గ్రామ ప్రజలకు న్యాయం చేస్తానని ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యాలతో ముందుకు వస్తున్న తనను అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. రమేష్ విజయం సాధించి కిష్టంపేట గ్రామాన్ని అభివృద్ధి చేయాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# దీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..




**పోరు తెలంగాణ నెక్కొండ నవంబర్ 29:** ఈరోజు దీక్ష దివస్ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ కేంద్రం లో కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ తెలంగాణ నలుదిశలను ఏకం చేసిన రోజు తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్దిన రోజు. నవంబర్ 29, 2009. తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్దమైన రోజు. తెలంగాణ జైత్రయాత్ర లేదా. కేసీఆర్ శవయాత్ర. తెలంగాణ వచ్చుడో. కేసీఆర్ సచ్చుడో అనే సంకల్పంతో దీక్ష ప్రారంభించిన రోజు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో చారిత్రాత్మక రోజు.. యావత్ జాతిని ఏకం చేస్తూ ఢిల్లీ మెడలను వంచిన ఉద్యమ యోధులు కేసీఆర్ గారి పోరాటం అద్వితీయం.. అనితర సాధ్యం. ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ముందుకు సాగుదాం. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందాం. అని వారు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, కారింగుల సురేష్ గౌడ్,నాయకులు గాదె భద్రయ్య, కట్కూరి నరేందర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, బక్కి కుమారస్వామి,తోట సాంబయ్య, మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం, ఈదునూరి వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బూరుగుపల్లి గ్రామంలో "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం.



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి.29, నవంబర్:** పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వులశనివారం మేరకు, భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, భీమారం ఎస్సై కె. శ్వేత, జైపూర్ ఎస్సై శ్రీధర్, చెన్నూరు ఎస్సై సుబ్బారావు, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా, ఒక ఇంటిలో అక్రమంగా విక్రయిస్తున్న 5 లీటర్ల లిక్కర్‌ను,10 లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. 500 లీటర్లు బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు దృష్టిలో వుంచు కొని గ్రామస్తులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 కాల్ చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు శంకర్, మనీషా రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.



# వేల్పూర్ కు సాంక్షన్ అయినా సోషల్ వెల్ఫేర్ స్కూల్... ఆర్మూర్ లో నడుస్తుంది.. ఎందుకు

## సౌకర్యాలు లేక

## మరీ వేల్పూర్ కు వచ్చేదెప్పుడు?

**పోరు తెలంగాణ:( ప్రతినిధి చాట్ల జితేంద్ర, వేల్పూరు)** వేల్పూర్ లో ఉండాల్సిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ వేల్పూర్ పేరు మీద ఆర్మూర్లో నడుస్తోంది. వేల్పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ ప్రిన్సిపాల్ సుదర్శన్ మాట్లాడుతూ... అసలైతే ఈ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ అండ్ కాలేజ్ వేల్పూర్ పేరట ఆర్మూర్ లో నడపబడుతుందని తెలియజేశారు. మా దగ్గర మా స్కూల్లో స్టూడెంట్స్ విద్యార్థులు పిల్లల సంఖ్య 419 మంది పిల్లలు ఉంటారని మా యొక్క సాంక్షన్ స్టంట్ మొత్తం 640 మంది ఉండవలసిన పిల్లలు ప్రస్తుతం 419 మంది స్టూడెంట్స్ ఉన్నారని తెలిపారు.మా స్కూల్లో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి పిల్లలు మరియు ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులు ఉన్నారని, కాకపోతే మాకు హాస్టల్ కోసం క్లాస్ రూమ్స్ మరియు డార్మెంట్రీ ప్రాబ్లంతో నడుస్తుంది. అసలు విషయం ఏంటంటే మా స్కూల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ అనేది వేల్పూర్ పేరు మీద ఉంది. నిజానికి వేల్పూర్ లోనే వేల్పూర్ ఉండాల్సింది, ఆర్మూర్లో నడపబడుతుందని తెలియజేశారు. అక్కడ వేల్పూర్ లో మా స్కూల్ పేరట ఐదు ఎకరాల ల్యాండ్ భూమి సాంక్షన్ అయ్యిందని తెలిసింది. 5 ఎకరాల ల్యాండ్ భూమి ఉండే కూడా అక్కడ స్కూల్ మరియు హాస్టల్ భవన నిర్మాణం లేక స్కూల్ బిల్డింగ్ భవనం లేక మరియు అకామిడేషన్ రెంటుకు కిరాయికి కూడా దొరకకపోవడం వలన 2017 వ సంవత్సరం నుంచి వేల్పూర్ లో ప్రారంభం కావాల్సింది ఆర్మూర్లో నడపబడుతుందని తెలిపారు.వేల్పూర్ లో స్కూల్ భవనం, హాస్టల్ డార్మెట్రీ సౌకర్యం లేక ఆర్మూర్ బాయ్స్ క్యాంపస్ లోపల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ క్యాంపస్ లో నడపబడుతుందన్నారు. అయితే ఇక్కడ ఆర్మూర్ లో అన్ని విధాలుగా చాలా ఇబ్బందిగా, కష్టంగానే ఉందని నిజం చెప్పాలంటే చాలా కష్టంగా ఇబ్బందిగా నడుపుతున్నామన్నారు.బాత్రూమ్స్, టాయిలెట్స్ అంతంత మాత్రమే ఉన్నాయని, స్టూడెంట్స్ పిల్లలు చదువుకోవటం టీచింగ్ మరియు లీవింగ్ అనగా అందులోనే చదువుకోవడం అందులోనే క్లాస్ రూమ్ ఉండడం అందులోనే పడుకోవడం అన్ని క్లాస్ రూమ్స్ హాస్టల్ రూమ్స్ చదువుకోవటం,తినడం, పడుకోవడం అన్ని అందులోనే జరిపించడం జరుగుతుంది. ఎందుకనగా స్కూలు వేరుగా హాస్టల్ వేరుగా వేర్వేరుగా లేనందున అన్నం తినే సంయుక్తంగా కంబైన్డ్ గా నిర్వహించడం జరుగుతుంది. ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం చేయటానికి కూడా సరైన వసతులు లేవని టిఫిన్స్ భోజనాలు ముందున్న చెట్ల కిందే భోం చేస్తారని పిల్లలకు భోజనానికి కూడా వసతులు లేవని ప్రిన్సిపల్ సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టూడెంట్స్ పిల్లలకు క్లాస్ రూమ్ వేరుగా డార్మెటరీ వేరుగా ఉంటే చాలా బాగుండేదని తెలిపారు. స్కూల్ రూమ్స్ డార్మెంటరీ లేక విద్యార్థులు స్టూడెంట్స్ పిల్లలు చాలా ఇబ్బందిగా అసౌకర్యంగా ఉందని పిల్లలు కూడా ఆవేదన వ్యక్తం చేశారు.




ఈ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ అండ్ కాలేజ్ మేము 35 మంది టీచర్స్ ఉంటామని అందులో టీచింగ్, నాన్ టీచింగ్ వేర్వేరుగా టీచర్లు ఉంటారని ప్రిన్సిపల్ తెలిపారు. పిల్లలకు మాత్రం టీచింగ్ చదువు చెప్పడంలో ఎలాంటి సమస్యలనైన ఎదుర్కొని టీచింగ్ చేస్తామన్నారు. పిల్లలకు చదువు చెప్పడంలో గ్యారెంటీగా మేము ముందుకు వస్తున్నామని టీచర్ ఉపాధ్యాయుల బృందం తెలియజేశారు. పిల్లలకు భోజనం ఫుడ్ పెట్టడంలో అందరూ సామాన్యులు తినే భోజనం ఏర్పాట్లు చూస్తున్నామన్నారు. భోజనం చదువు విషయంలో అన్ని బాగానే ఉందన్నారు. కాకపోతే పిల్లలకు విద్యార్థులకు సౌకర్యాలు వసతులు సరిగా లేక అకామిడేషన్ విషయంలో చాలా ఇబ్బందిగా ఉంది. ఇక ఉన్నంతలో బాగుంది కాకపోతే మా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్ హాస్టల్ భవనం వేరువేరుగా వేల్పూర్ లో సాంక్షన్ అయి హాస్టల్ స్కూల్ భవనాలలో ఉంటే మాకు మా పిల్లలకు బాగుంటుందని ప్రిన్సిపాల్ సుదర్శన్ తెలియజేశారు.

# ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి.



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్.



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 29, 2025:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టి.జి.ఆర్.ఎ.సి.) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ.రాజేశ్వర్ లతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చని, ఇతర బ్యాంకు శాఖలలో అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారులు, సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా పక్కా ప్రణాళిక



## యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ వినియోగించాలి.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**పోరు తెలంగాణ పెద్దపల్లి టౌన్ ప్రతినిధి కిరణ్:** జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందేలా పక్క ప్రణాళిక రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ పై ఎరువుల డీలర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. గత ఏడాది కంటే 7 నుంచి 8 వేల మెట్రో టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగినప్పటికీ వానాకాలం సమయంలో యూరియా సమస్య,ఉత్పన్నమైందని, తనిఖీల తో 4 డీలర్ల షాప్ లోను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.యాప్ ద్వారా రైతులు పద్ధతి ప్రకారం సాగు చేసే పంటల ఆధారంగా యూరియా అమ్మకాలు జరపాలని తెలిపారు.రైతులు సాగు చేస్తున్న పంట,ఎంత యూరియా అవసరం అవుతుంది,ఇప్పటి వరకు ఎంత యూరియా కొనుగోలు చేశారు,ఇంకా ఎంత అవసరం ఉంది వంటి వివరాలు యాప్ లో నమోదవుతాయని అన్నారు.రైతు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా ఈ యాప్ ద్వారా నియంత్రించే అవకాశం ఉందని అన్నారు.ఎరువుల డీలర్లు తప్పనిసరిగా యూరియా విక్రయం సమయంలో ఈ యాప్ వినియోగించి యూరియా అమ్మకం వివరాలను వీటిలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.యూరియా కృత్రిమ కొరత సమస్య యాప్ ద్వారా తొలగిపోతుందని అన్నారు.యాసంగి సీజన్ కు అవసరమైన మేర యూరియా పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉందని,ప్రతి ఒక్క రైతుకు యూరియా చేరేందుకు ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఈ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా వినియోగించుకొని రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని,యాప్ వినియోగించని డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పిడిఏ అంజని,యూరియా డీలర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలో సంస్కరణలు



సర్వోన్నత న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. కొంతకాలం క్రితం ఓ ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ అనంతరం రాజ్యసభ సభ్యుడయ్యారు. ఓ హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా చేసిన రెండు రోజులకే కేంద్ర పాలకపక్షంలో చేరి ఎంపీగా గెలుపొందారు. వీటిని పూర్తిగా ఇటీవలి కాలపు వ్యవహారాలుగా చూడరాదు. సమీప గతంలో కొంత తీవ్రత పెరిగింది. సందేహాతీతంగా ఉండాల్సిన న్యాయమూర్తుల ప్రవర్తనను ఇలాంటి ఘటనలు ప్రశ్నార్థకం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. న్యాయవ్యవస్థ ఈ అపనమ్మకాలను తొలగించేందుకు కొన్ని చొరవలు చేపడుతున్నది. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పదవీకాలం చివరలో చేపట్టిన చర్యల గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. న్యాయమూర్తులు తమ ఆస్తులను వెల్లడించాలని ఎప్పుడో చేసిన తీర్మానం దుమ్ము దులిపి ఆయన అమల్లోకి తెచ్చారు. పాక్షికంగానైనా జాబితా విడుదల అయ్యింది. మిగిలిన వివరాలు త్వరలో వెల్లడవుతాయనే హామీని ఆ జాబితాకు జతచేశారు కూడా. కాగా ఉన్నత న్యాయస్థానాల నియామకాలు, బదిలీలను పర్యవేక్షించే కొలీజియం వ్యవస్థపైనా పారదర్శకత లోపించిందనే విమర్శలు ఎదురవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు రూపొందించిన ఈ వ్యవస్థ విధివిధానాల గురించిన సమాచారాన్ని, ఎంపికలు జరిగిన తీరుతెన్నులను సుప్రీంకోర్టు వెల్లడించడం విశేషం. ఈ చొరవల నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సాహసోపేతంగా మరో అడుగు ముందుకువేశారు. రిటైరైన తర్వాత తాను ఎలాంటి పదవులు చేపట్టబోనని ఆయన ప్రతిజ్ఞ చేయడం ముదావహం. అంతేకాకుండా న్యాయమూర్తులు రాజకీయ పదవుల్లో చేరడమనేది వారి తీర్పులపై 'ఇతర ప్రభావాల' గురించిన అనుమానాలు కలిగిస్తుందని ఆయన కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించారు కూడా. ఇలా సర్వోన్నత న్యాయస్థానం పారదర్శకత దిశగా అడుగులు వేస్తుండటం ప్రశంసించదగ్గ విషయమే. అయితే ఇవి మాత్రమే న్యాయవ్యవస్థ సచ్ఛీలతకు నూరుశాతం హామీనిస్తాయని చెప్పలేం. ఆదర్శాలు అంతిమ ఫలితాలు సాధిస్తాయా? అనేది సమస్య. రిటైర్మెంట్ తర్వాత న్యాయమూర్తుల వ్యవహార సరళి గురించి రాజ్యాంగం ఏమీ చెప్పకపోవడమే దీనికి కారణం. మాజీ న్యాయమూర్తులు ఏ న్యాయస్థానం ముందూ న్యాయవాదిగా హాజరుకావొద్దని నిషేధించిన 124(7) అధికరణం వారు ప్రభుత్వ పదవులు చేపట్టవచ్చా, లేదా? అనే విషయమై ఏమీ చెప్పలేదు. ఈ సమస్యను ఆదిలోనే గుర్తించిన లా కమిషన్ తన 14వ నివేదిక (1958)లో న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించాలని సిఫారసు చేసినప్పటికీ అది ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. పోనీ రెండింటి మధ్య చట్టబద్ధంగా 'సబబైన విరామం' (కూలింగ్ ఆఫ్ పీరియడ్) ఏదైనా ఉందా? అంటే అదీ లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమెరికాలో ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు పూర్తి జీవితకాలం పదవిలో కొనసాగే సంప్రదాయం అమలవుతున్నది. మన దేశంలోనూ ఈ తరహా మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అదే విధంగా తప్పు చేసిన న్యాయమూర్తులపై చర్యలు తీసుకునే విషయంలో పైస్థాయి, కింది స్థాయి వారి విషయంలో భారీగా తేడాలున్నాయి. స్థానిక న్యాయస్థానాల జడ్జీలపై చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాల జడ్జీలపై చర్య ఎంత సంక్లిష్టంగా ఉంటుందో మనకు ఇటీవలి కాలంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఉదంతంతో మరోసారి అనుభవంలోకి వచ్చింది. ఈ సమస్యలన్నీ కూడా సంస్కరణల ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నాయి. ఇందుకు న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థ సమన్వయంతో వ్యవహరించాలి. న్యాయవ్యవస్థ విశ్వసనీయత పెంచేందుకు చీఫ్ జస్టిస్ గవాయ్ తొలి అడుగు వేయడం అభినందనీయం.

ప్రజలు తమకు న్యాయం కావాలన్నా లేదా తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తారు. ప్రజాస్వామిక వ్యవస్థలో అంతటి కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థ కడిగిన ముత్యంలా స్వచ్ఛంగా ఉండాలి. ధర్మాసనాలను అధిష్ఠించే న్యాయమూర్తులు నిఖార్సైన నిజాయితీపరులై ఉండాలి. నిష్పక్షపాతంగా తీర్పులు చెప్పే నియమబద్ధులై ఉండాలి. అనుమానాలకు అతీతంగా సమున్నతంగా నిలవాలి. అప్పుడే న్యాయవ్యవస్థకు అర్థం, పరమార్థం. కానీ, కారణాలు ఏవైతేనేం కాలక్రమంలో కొన్ని అనౌచిత్యాలు దూరిపోయాయి. కొంత మకిలి వచ్చి చేరిందనేది నిర్వివాదాంశం. ఇక్కడ మనకు ప్రధానంగా కనిపించేవి రెండు అంశాలు. ఒకటి, ధనవ్యామోహం, రెండు పదవీ లాలస. వీటి గురించిన ఉదాహరణలు వెతికేందుకు మనం మరీ సుదూర గతంలోకి వెళ్లాల్సిన పని లేదు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం ప్రస్తుతం

# వికృతానందం కోసమే విచారణ



కాలం కటువుగా, నిర్దయగా ఉంటుందనిపిస్తుంది చాలాసార్లు! యేసు క్రీస్తు, మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ లాంటి వారిని సమకాలీన చరిత్ర అవమానించడం ఎంతటి అన్యాయం? ఆ మహనీయులు చెప్పిన, చేసిన మహత్కార్యాలకు వారిని నెత్తిన పెట్టుకొని పూజించాలి కదా! వర్తమానం కంటే భవిష్యత్తు కొంచెం ఉదారంగా ఉండటం కారణంగా క్రీస్తు, గాంధీ తదితరులు తమ తదనంతర కాలంలో వైతాళికులుగా వెలగడం సాంత్వన కలిగిస్తున్నది. అంతటి చారిత్రక అన్యాయానికి గురవుతున్నవారు తెలంగాణ రాష్ట్ర సాధకుడు, స్వాప్నికుడు, రాజనీతిజ్ఞుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు! 'పదేండ్లలోనే తెలంగాణ అద్భుత ప్రగతి' అని అంటాం కానీ, అది పదేండ్లలో జరిగింది కాదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల గురించి, తెలంగాణపై కుట్రల గురించి పెద్దాయన లోతైన అధ్యయనం 1990 దశకం నుంచే చేసిన్రు. 'నీళు -నిధులు-నియామకాలు' సుందరంగా, ఆదిప్రాసయుతంగా ఉండటం వల్ల ఉద్యమ ట్యాగ్ లైన్ కాలేదు. తెలంగాణ ప్రయోజనాలు ఆయనకు తెలుసు కాబట్టి, పదిలంగా కాపాడటం చేతనవుతుంది కాబట్టి. తెలంగాణ స్టేక్ హోల్డర్లు అయిన వేలాదిమంది నిపుణులతో గంటలకొద్ది సమయం, లక్షలాది పేజీల మథనం చేసిన్రు. అనితర సాధ్యమైన నాయకత్వంతో తెలంగాణకు అమృతం పంచిన్రు, దరిమిలా ఉద్భవించిన గరళాన్ని తానే భరించిన్రు చంద్రశేఖరుడైన శివునిలా! పుట్టుక తప్ప, తెలంగాణతో ఎలాంటి ఆత్మికబంధమూ లేని రేవంత్ రెడ్డి అనే ఒక వ్యక్తి కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టదలచుకున్నడు. విచారణ కోసం పిలిపిస్తున్నడు. ప్రజాప్రభుత్వాన్ని కూల్చబోయి పట్టపగలు దొరికిపోయిన మనిషి తన వ్యక్తిగత కక్ష కోసం ఉవ్విళ్లూరుతున్నడు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత మహత్తరమైనదో, తెలంగాణ ఎట్లా సస్యశ్యామలమైనదో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రజాక్షేత్రంలోని విశిష్ట వ్యక్తులు పలుమార్లు కీర్తించిన్రు. తెలంగాణ అంటే గుండెనిండా విద్వేషం ఉన్న ఆంధ్రజ్యోతి సైతం నాలుగురోజుల కింద రాసింది, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను తెలంగాణ దాటిపోయిందని. కాళేశ్వరం వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నయి. దానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదని ఘోష్ కమిషన్ ముందు నాటి ఆర్థిక మంత్రి, ఇప్పటి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టిన్రు. హరీశ్‌రావు సాధికారికంగా, గణాంక సహితంగా, డాక్యుమెంట్‌యుతంగా కమిషన్ ముందు సత్యావిష్కారం చేసిన్రు. ఆ వివరాలు, వివరణల పట్ల ఘోష్ కమిషన్ సంతృప్తి చెందినట్టు వార్తలూ వస్తున్నయి. అయినా, కేసీఆర్ రావాల్సిందే, ఆయనను విచారించినమనే వికృతానందం పొందాల్సిందే అన్నది రేవంత్ పంతం. ఆయనే చెప్పుకొన్నట్టు సీఎం అయ్యిందే కక్షలు, కార్పణ్యాల కోసంబీ జనం కోసం కాదు కదా! మరింక రేవంత్ పంతం తమ పంతమని జనం ఎందుకు అనుకుంటరు? కేసీఆర్ మీద బురదజల్లే పాచిక ఎట్లా పారుతది?

సమైక్య పాలన, తెలంగాణ స్వయంపాలన, ఇప్పటి రేవంత్ పాలనాలేమి.. ఇవన్నీ ఊళ్లల్లో రచ్చబండల దగ్గర చర్చకు వస్తున్నయి. 'సారు మల్లా రావాలె' అంటున్నరు. అట్లా అంటున్నవారు బీఆర్ఎస్ వారు మాత్రమే కాదని ఇక్కడ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు, చదువరులు అందరి అనుభవంలోనిదే! ఆర్థిక ఇబ్బందులు, పడిపోయిన జీవన ప్రమాణాలు, అడుగంటిన భవిష్యత్తు ఆశలు పేదలకు నిత్యానుభవంగా ఉన్నది. అందునా, మహిళలకు మరింతగా ఆ బాధ తెలుసు. ఇంటి కష్టాలు ఇల్లాలి కంటే ఎవరు ఎరుగుదురు? కాబట్టే, బూతుల రూపంలో ప్రజాగ్రహం వాట్సాప్‌లలో మీదాకా వస్తున్నది. అవన్నీ మహిళల నిరసనలే. వీటి ముందు రేవంత్ విన్యాసాలు నిలువవు, పాచికలు పారవు! పార్టీ ఓడిపోయిన తర్వాత ఒక టీవీ ఇంటర్వ్యూలో కేసీఆర్ ఇలా అన్నరు. 'ఇప్పటికైనా, ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టండి. చిన్న వయసులో మీకు పెద్ద అవకాశం వచ్చింది. ప్రజలకు మేలు చేయండి' అని. ఆ మహనీయుడు ఎక్కడ? ఆయన చావు కోరుకునే అల్పులెక్కడ! 'పదహారు సంవత్సరాల సుదీర్ఘమైన పార్లమెంటరీ జీవితంలో నీతిబాహ్యమైన, చట్టవిరుద్ధమైన దోపిడీ చర్యలకు సంబంధించి అనేక విషయాలను మీ ముందుకు తీసుకురావడానికి శాయశక్తులా కృషిచేశాను. ఏ ఒక్కరూ ఏ విధంగానూ నన్ను బలపరచలేదు. నా అనుభవంలో ఇది బాతాఖానీ షాపు మాత్రమే! జనాన్ని కదిలిస్తే తప్ప, ప్రజలు తమంత తాముగా నిలబడటం నేర్చుకుంటేనే తప్ప మరో మార్గం లేదు' అని 1969 మార్చి 16న శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అసెంబ్లీలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అన్న మాటలివి!

దురదృష్టవశాత్తూ ఇవి రేవంత్‌రెడ్డికి అర్థమయ్యే పరిస్థితి లేదు. ఇది కేవలం తెలివిడికి సంబంధించిన అంశం కాదుబీ ముఖ్యమంత్రి వ్యక్తిత్వం, ఆయన ప్రవర్తన, ఆయన ఫిలాసఫీ అలాంటిది! ఆయన రోల్‌మోడల్స్, రోకలి మోడల్స్ వేరే! రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నానన్న సోయి ఆయనకు సంవత్సరం దాటినా రావడం లేదు. ఈ ఏడాదిన్నరలో దాదాపు రూ.1,58,041 కోట్లు అప్పు చేసినమని రేవంత్ స్వయంగా అసెంబ్లీలో మొన్న మార్చి 15న ప్రకటించిన్రు. అయినా పూటగడవని పరిస్థితి. జీడీపీ పెంచుతదని ప్రచారం చేసుకున్న ఫ్రీ బస్సు ఇప్పుడు కాస్ట్‌లీగా మారింది. చెప్పాపెట్టకుండా 20 శాతం ధరలు పెంచింది ఆర్టీసీ. విద్యార్థుల పాస్‌లు 50 శాతం పెంచింది. తెలివిలేని నిర్ణయాలు, దుందుడుకు చర్యలతో హైదరాబాద్ ఇమేజ్ నాశనం అయ్యింది. తెలంగాణకు గుండెకాయ హైదరాబాద్ జనరేట్ చేసే ఆదాయం, రియల్‌ఎస్టేట్ ధమాల్ అన్నది. హైడ్రా భయం పల్లెలకూ చేరింది. రిజిస్ట్రేషన్లు పడిపోయి మూడు నెలల్లో రూ.800 కోట్ల నష్టం వాటిల్లింది ఖజానాకు. రేవంత్‌రెడ్డి దావోస్, అమెరికా, యూకే పర్యటనలు విహారయాత్రలుగా మిగిలిపోయాయే గానీ, రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు, ఒక్క పైసా అయినా రాలేదు. కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు, కొత్త సంస్థల జోరు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్‌ల్లో ఊపందుకుంటుండగా, తెలంగాణలో చతికిలబడ్డట్టు కేంద్రప్రభుత్వ కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ గణాంకాలు బయటపెట్టాయి. అసలే అరకొర ఆదాయం. అందులో కొంత అధిష్ఠానానికి, మరికొంత మంత్రుల ముఠాకు వంతులు వేయగా, ప్రజలకు విదిల్చడానికి మిగిలేది ఎంత? కాబట్టే క్షేత్రస్థాయిలో ప్రజల ఆందోళనలు. కేసీఆర్‌ను ఎన్ని తిట్టినా, పైసా అందకపోతే జనాల కడుపునిండుతదా? ఆగ్రహం ఆగుతదా? డైవర్షన్ పాలిటిక్స్ జనం ఆకలిని మాన్పుతదా? ఈ మాత్రం సోయి ఎందుకు ఉండదు పాలకులకు? వంద కిలోమీటర్ల దూరానికి సైతం హెలికాప్టర్లు వాడే మంత్రులు, అందాల పోటీల కోసం కోట్లాది రూపాయల దుబారా.. ఇవన్నీ ప్రజల పట్ల తీవ్ర పరిహాసం!

ఈ పాలన పట్ల ప్రజలకు ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. ప్రజాపాలన అని అధికారంలోకి వచ్చిన పార్టీ కార్యాలయం ముందు ఇనుపకంచెలు వచ్చినయి. ఓడిపోయిన పార్టీ కార్యాలయాన్ని జనాలు వెతుక్కొని వెళ్లి మరీ తమ బాధలు చెప్పుకొంటున్నారు. తెలంగాణ భవన్ 'జనతా గ్యారేజీ'గా మారిపోయింది. తెలంగాణ అంతటా పరచుకున్న కేసీఆర్ స్ఫూర్తిని 'ఈ స్తంభంబునందు చూపగలవే చక్రిన్ గ్రక్రిన్' అని నీలిగి సమసిపోయే దైత్యుని వలె రేవంత్‌రెడ్డి పొడసూపుతున్నడు. రేవంత్ అఘాయిత్యపు చర్యల పర్యవసానమే కేసీఆర్ విచారణ. మొదటే చెప్పినట్టు ఆ మహనీయునికి ఇది జీవితకాలంలో తారసపడిన అనేకానేక పరీక్షల్లో ఒక చిన్న పరీక్ష, తెలంగాణకు అవమానం. అయినను చివరి మబ్బు విడిపోయి వెలుగులు చిమ్మడానికి ఇదొక అవకాశం. కేసీఆర్‌లోని వైతాళికుడు రాబోయే రోజుల్లో ప్రస్ఫుటమవడం అవశ్యం!

# మనసా ఎటులోర్తునే..



"రేపు ఎండాకాలం సెలవుల్లో బదరీనాథ్ వెళ్దామనుకుంటున్నా.. నువ్వు కూడా వస్తావా?" కేశవ్ అడిగాడు రాఘవని.సాయంత్రం ఆరు గంటలప్పుడు వాళ్లిద్దరూ వాళ్ల ఇళ్లకు దాపులో ఉన్న పార్కులో కబుర్లు చెప్పుకొంటూ నడుస్తున్నారు. రోజూ ఓ గంటసేపు కాలక్షేపం. సంతోషాలు, కష్టాలు పంచుకుంటారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న కార్యక్రమం అది. ఏడవుతుండగా ఇళ్లకు వెళ్తారు. జనవరి మాసం. చలి తగ్గలేదు. అందునా ఈ సంవత్సరం మరింత ఎక్కువగా ఉన్నట్లనిపిస్తోంది. ఇద్దరూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కేశవ్ తెలుగు, రాఘవ సైన్స్ సబ్జెక్టులు బోధిస్తారు. ఐదు సంవత్సరాల క్రితం ఒకేసారి చేరారు. ఒకరికొకరు ఆకర్షితులై త్వరలోనే ఆత్మీయ మిత్రులయ్యారు. నివాసం ఒకే బస్తీలో. అనే అధైర్యం కూడా పీడిస్తున్నది' అని. మనసులోని ఆ కోరిక నెరవేరకుండానే ఆయన వెళ్లిపోయారు. కన్నకొడుకుగా దానిని నిర్వర్తించి ఆయన ఆత్మకు తృప్తి కలిగించాలనేది నా ఆశ!". . భార్యను తీసుకొని వెళ్దామన్నా.. పిల్లవాడు పసివాడు. అందుకే ఒక్కడే వెళ్దామనుకున్నాడు."తోడుగా నువ్వు వస్తానంటే నాకు ధైర్యంగానూ, ఆనందంగానూ ఉంటుంది!" అన్నాడు రాఘవతో."వస్తాను కానీ, నేనక్కడ చేయాల్సిన కర్మకాండలేవీ లేవు. లక్ష్మీనారాయణున్ని దర్శించుకోవటం, హిమాలయాల అందాల్ని ఆస్వాదించటం.. అంతే!"

అతడి తండ్రి పదిహేను సంవత్సరాల క్రితం ఒకరోజు ఇంటినుండి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో తెలియదు. ఎక్కడున్నాడో తెలియదు. అసలు బతికి ఉన్నాడో లేదో కూడా తెలియదు."నీ అంగీకారం నాకు చాలా ఆనందం కలిగిస్తున్నది రాఘవా! ఇక ఆ ప్రయత్నంలో ఉంటాను. అక్కడ నిర్వర్తించాల్సిన కార్యక్రమాలకు ఎప్పుడు బావుంటుందో చూస్తాను!" అన్నాడు మిత్రుడి చేతిని అందుకుంటూ. బావగారి ఫొటోను వారి ఆఫీసులో పెట్టారు.బావగారు తన వివరాలను ఎన్నిసార్లు అడిగినా చెప్పకపోవడంతో.. వారూ ఆయనకు కావాల్సిన వారికి ఆ విషయాన్ని తెలియజేయ లేకపోయినట్లుగా చెప్పారు.బావగారి ఫొటో చూసి నేను గుర్తించటంతో.. నన్ను ఆ విషయాన్ని మీకు తెలియబరచమని కోరారు. నీ సోదర సమానుడు, రామబ్రహ్మం.' కొడుకు చదువుతున్న ఆ ఉత్తరంలోని విషయాన్ని వింటూనే.. సుభద్ర ఘొల్లుమన్నది. కేశవ్ కూడా ఆ సాయంత్రం పార్కులో కలిసినప్పుడు విషయం తెలుసుకుని ఎంతగానో బాధపడ్డాడు."జరిగింది బాధాకర విషయమే! కానీ, ఇదే సమయంలో నువ్వు బదరీనాథ్ బయల్దేరటం యాదృచ్ఛికం. ఎలాగూ నీ చేతులమీదగా ఆయన్ను సాగనంపలేక పోయావు. ఇప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆ పవిత్ర స్థలంలో తర్పణాలు విడిస్తే.. అంతదూరం వెళ్లిన శ్రమకూ ఫలితం దక్కుతుంది. అటు ఆయనకూ పుణ్యగతులు ప్రాప్తిస్తాయి!"

రాఘవ క్షణం కూడా ఆలస్యం చేయలేదు."నేను అక్కడ ఎలాంటి కార్యక్రమాలనూ నిర్వర్తించనని ముందే చెప్పాను. చేయకపోవటమే కాదు, చేయాలని అనుకోవటమూ నాకు ఇష్టంలేదు!" అన్నాడు కంఠం హెచ్చించి మన భోజనం మీకు ఇక్కడ హోటళ్లలో దొరకదు!"భోజనాలైన తరువాత, వాళ్లకిచ్చిన మేడమీద గదిలో కూర్చుని.. కేశవ్ చెప్పిన గతించిన వారి పెద్దల వివరాలను గోత్రనామాలు సహా ఓ కాగితం మీద రాశాడు. "అక్కడి కార్యక్రమం మీరే నిర్వహిస్తారా?" కేశవ్ అడిగాడు."లేదండీ.. దానికి ప్రత్యేకంగా వేరే పురోహితుడు ఉన్నారు.అక్కడికి రాత్రి వచ్చిన బస్సు తిరిగి వెళ్లేందుకు రెడీగా ఉన్నది. చలికి తట్టుకోవాలి అన్నట్లుగా స్వెటర్ తొడుక్కుని, మంకీ క్యాప్‌లు పెట్టుకున్నారు ఇద్దరూ."దేవుళ్లమీద నమ్మకం లేదా అంటే నమ్మలేను. నాతోపాటు దేవుళ్లందరినీ భక్తితో దర్శించుకున్నావు.

"ఎవరతను?" మనసులో రూపు ఏర్పరుచుకుంటున్న అనుమానం అతడిలో ఆరాటాన్ని పెంచసాగింది. "రోజూ వచ్చే పనిమనిషి ఆరోగ్యం బాగోలేక.. పన్నెండేళ్ల కూతురుని పంపింది. ఇంట్లో అతడు తప్ప ఎవరూ లేరు. తెలిసీ తెలియని వయసులో ఉన్న ఆ అమ్మాయిని అదునుచూసి కాటేశాడు అతడు. అందునా ఆ పిల్ల ఎవరికీ బాధను చెప్పుకోలేని మూగది. ఇంటికి పరుగెత్తుకెళ్లి ఏడుస్తూ తల్లికి సైగలతో చెబితే ఆమె అర్థం చేసుకుని.. పదిహేను సంవత్సరాలుగా నిజాన్ని మింగలేక, కక్కలేక నాలో నేనే కుమిలిపోవటానికి అలవాటుపడ్డ నన్ను.. మా బంధువునుండి వచ్చిన ఉత్తరం మరింత కుంగదీస్తూ, అడకత్తెరలో పెట్టి నొక్కసాగింది. నీ ముందు ఇంకెన్నాళ్లీ దాగుడుమూతలు!" చటుక్కున ముఖాన్ని రెండు చేతులలో దాచుకున్నాడు.అయ్యో.. తెరుచుకున్న మిత్రుడి మనసును చూడలేనట్లుగా తలవంచుకున్నాడు కేశవ్."గరుడపురాణంలో చెప్పినదంతా నిజమే అయితే అతడు నరకానికి వెళ్లి అక్కడ ఆ శిక్షలన్నీ అనుభవించక తప్పదు!" అతడి కళ్లు కోపంతో నెత్తుటి ముద్దలు అవుతున్నాయి."ఆ అమ్మాయి బతుకేకాదు.. మా జీవితాలూ ముక్కలయ్యాయి. తెలిసినవారి దృష్టిలో హీనచరితులమయ్యాం. వారి చీదరింపులకు గురయ్యాం. బతకటానికి అమ్మ అడ్డమైన చాకిరీ చేసింది. వడియాలు పెట్టింది, అప్పడాలు ఒత్తింది, కూరలు వండింది.. వాటిని నేను సంచుల్లో పెట్టుకుని ఇంటింటికీ తిరిగి అమ్మాను. మొదట్లో కొన్ని ఇళ్లల్లో వాకిళ్లు ఊడ్చి, అంట్లు తోమింది కూడా! వాళ్లు ఇచ్చిన చద్ది పదార్థాలను తెచ్చుకుని నాకు పెట్టి.. మిగిలింది తను తిన్నది. ఈ స్థితికి కారణం నాన్న అని గర్వంగా చెప్పుకోవాల్సిన ఆ మగవాడు కాదా.. నరకంలో అన్ని విధాలా శిక్షలు అనుభవించటానికి అర్హుడైన అతడిని నేనెందుకు కాపాడాలి? ఎందుకు రక్షించాలి?" ఆవేశంతో ఊగిపోతున్నాడు రాఘవ. అతడి చేతిమీద చేయి వేశాడు కేశవ్ అనునయిస్తున్నట్లుగా. మరుక్షణంలోనే అతడి మనసులో భారతంలోని ఓ పద్యం మెదిలింది.తనువున విరిగిన యలుగుల ననువున బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్ మనమున నాటిన మాటలు విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా?

మిత్రుడి ముఖంలోకే స్తబ్ధుగా చూస్తూ ఉండిపోయాడు కేశవ్. శరీరానికి తగిలిన గాయాలకు చికిత్స చేసుకుని ఆ మనిషి విముక్తి పొంది ఉండవచ్చు కానీ.. జీవించి ఉన్న ఈ మనిషి తన మనసుకు కలిగిన గాయంనుండి ఎప్పటికి కోలుకోగలిగేనో.. . ఆమె జీవితంలో వెలుగును అతిహేయంగా చిదిమి.. చీకటితో నింపివేయటం భరించగలిగే విషయమేనా? అలాంటి మనిషి చస్తే శాస్త్రాలు చెబుతున్నాయంటూ వారసులు మాసికాలూ, తద్దినాలతో అతడి ఆత్మకు ఆహారం పెట్టటం సమంజసమా? అతడికి సద్గతులు కలగాలని, స్వర్గానికి పంపాలని ప్రయత్నించటం సమంజసమా? పి.ఎస్. నారాయణ మానసిక విశ్లేషణతో కూడిన రచనలు చేయడంలో రచయిత పి.ఎస్. నారాయణ దిట్ట. అలాంటి రచనే.. 'మనసా ఎటులోర్తునే'. ఈయన స్వస్థలం గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చినకాకాని. 30 ఏళ్లపాటు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐడీపీఎల్‌లో వివిధ స్థాయిల్లో ఉద్యోగం చేశారు. 1993లో సీనియర్ ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా స్వచ్ఛంద విరమణ చేశారు. 28 ఏళ్ల క్రితం రచనా వ్యాసంగం మొదలుపెట్టారు. ఇప్పటివరకూ 350కి పైగా కథలు, 50 నవలలు రాశారు. వీటిలో మానసిక విశ్లేషణతోపాటు సస్పెన్స్‌తో కూడిన ధారావాహికలూ ఎన్నో ఉన్నాయి. వీటిలో పలు కథలు కన్నడ, తమిళ భాషలలోకి అనువాదమయ్యాయి. వివిధ సాహితీ సంస్థలు, పత్రికలు నిర్వహించిన పోటీల్లో.. ఈయన రాసిన కథలు, నవలలు.. బహుమతులు గెలుపొందాయి. నమస్తే తెలంగాణ ముల్కనూరు సాహితీ పీఠం నిర్వహించిన కథల పోటీ 2023-24లో 'మనసా ఎటులోర్తునే..' రూ.3వేల బహుమతికి ఎంపికైంది.

# అగ్రహారంలో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్, రిమాండ్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ, నవంబర్ 29(పోరు తెలంగాణ):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ పీపుల్స్ వార్ గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నరసయ్య సిద్దయ్య బాపిరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్ ని అరెస్ట్ రిమాండ్ చేసినట్లు వేములవాడ ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డీఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండలం గండి లచ్చపెట్ గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య సిద్దయ్య బాపిరెడ్డి అనే వ్యక్తి గతంలో పీపుల్స్ వార్ గ్రూప్‌లో దళ కమాండర్‌గా పనిచేసేవాడు. 1999లో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నర్సయ్య సహా దళ సభ్యులు వీర్నపల్లి కి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ఫార్మర్ గా భావించి కాల్చివేసిన ఘటనపై అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఈఘటనపై అజయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వ్యక్తిపై కక్ష్య పెంచుకున్నాడు. ఇటీవలి కాలంలో బల్లెపు నర్సయ్య ఒక యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత కక్ష్య పెంచుకొని బల్లెపు నర్సయ్య తో ఒక రిపోర్టర్ గా పరిచయం పెంచుకొని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తానని నమ్మించి ఇంటర్వ్యూ కోసం అగ్రహారం గ్రామానికి రావాలని బల్లెపు నర్సయ్య కు చెప్పగా నరసయ్య నవంబర్ 27 రోజున మధ్యాహ్నానికి ఇద్దరు అగ్రహారం గ్రామానికి చేరుకోగా సంతోష్ ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం, ఆప్రాంతంలో ఒంటరిగా ఉన్న సమయంలో రాళ్లతో దాడి చేసి మృతుడిని అక్కడికక్కడే హత్య చేశాడు. ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఆధునిక సాంకేతికతతో విచారణ చేపట్టి శనివారం రోజున నిందితుడు జక్కుల సంతోష్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచరి తెలిపారు. ఈకేసును విజయవంతంగా ఛేదించిన సిఐ వీర ప్రసాద్, ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నాగేందర్ చారి అభినందించారు.

# భీమారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి వెంకటేశ్వర్లు.






**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి. 29 నవంబర్:** భీమారం పోలీస్ స్టేషన్ ను ఏసిపి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా భీమారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారని ఎస్సై కె. శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను, లాకర్ రూమును తనిఖీ చేశారు. స్థానిక సంస్థల సందర్భంగా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూడాలని తెలిపారు. గంజాయి, గుడుంబా ను నియంత్రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సిఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఖమ్మంలో డిసెంబర్ 1న జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి జయప్రదం చేయండి

– రావుల హనుమంతరావు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి.నవంబర్ 29 ఖమ్మం:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కృష్ణన్న ముదిరాజ్ వర్ధంతి సభ గోడ పత్రికలు ఆవిష్కరణ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఘనంగా నిర్వహించింది గోడ పత్రికలు ఆవిష్కరణ అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో పోలీస్ కృష్ణయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సర్వీసులో ఉండి ఆయన కుటుంబాన్ని కూడా ఆలోచించకుండా తెలంగాణ వస్తదో రాదో అనే ఆందోళనతో వారి ప్రాణాన్ని బలిదానం ఇచ్చి తెలంగాణ ఉద్యమానికి మరింత ఊపిరి పోసిన కృష్ణ కృష్ణయ్య ముదిరాజ్ త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో విగ్రహావిష్కరణ చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్యాంక్ బండ్లపై పోలీస్ కృష్ణయ్య విగ్రహాల ఆవిష్కరణ చేయాలని వారి వర్ధంతి జయంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిసి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ములకలపల్లి సంగమేశ్వర రావు మాట్లాడుతూ. పోలీస్ కృష్ణయ్య త్యాగాలను గుర్తించి వారు జన్మించిన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కార్యక్రమలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పిట్టల రాంబాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహాయ కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్, ఎరకల రమేష్ ముదిరాజ్, యూత్ నాయకులు తవడ బోయిన కృష్ణ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు లింగన్న బోయిన సతీష్ ముదిరాజ్, వెంగంపల్లి సురేష్ ముదిరాజ్, అంగన బోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయిన కోటి ముదిరాజ్, తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు.

జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్.



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 29, 2025:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం / యు డి ఐ డి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.